నారీ.. నీకు వందనం

అంబర్‌పేట్/ముషీరాబాద్ జోన్ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పలుచోట్ల పారిశుద్ధ్య, వైద్య సిబ్బందిని సన్మానించి వారి సేవలను పలువురు నేతలు కొనియాడారు. బాగ్‌లింగంపల్లి, సుందరయ్య పార్కు, చిక్కడపల్లి, కవాడిగూడ, కాచిగూడ, నల్లకుంట, గాంధీనగర్, రాంనగర్, దోమలగూడ తదితర ప్రాంతాల్లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థుల ఫీజులను చెల్లించి వారు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆకాంక్షించారు. పలు మహిళా సంఘాల నేతలు ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను వాటిని నియంత్రించేందుకు తగిన సూచనలు చేశారు. ప్రజా ప్రతినిధులు, పోలీసులు, ఉద్యోగులు సమాజంలో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవడంతో పాటు లింగ వివక్ష ఉండకూడదని ఆకాంక్షించారు. స్త్రీ విద్య, సమానత్వం, హక్కుల పరిరక్షణకోసం పాటుపడిన మహనీయులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. – అంబర్‌పేట్/ ముషీరాబాద్ బృందం


బీసీ భవన్‌లో ఆర్.కృష్ణయ్య తదితరులు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రామకృష్ణ మఠం సభ్యులు


రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి


మధ్యప్రదేశ్ రాష్ట్ర మాజీ డీజీపీ మరియాకుమార్ తదితరులు


మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ పి.సంధ్య


పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీ వీహెచ్


ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సత్కరిస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ


మాట్లాడుతున్న నల్లకుంట కార్పొరేటర్ అమృత


చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో..


కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్, మహిళా నేతలు


పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న కార్పొరేటర్ ఉమారమేష్‌యాదవ్


కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్


ఫీవర్ ఆస్పత్రి ఉద్యోగులతో సూపరింటెండెంట్ డాక్టర్ కె.శంకర్

క్లుప్తంగా

పార్లమెంట్‌లో మహిళా బిల్లు పెట్టాలి

కాచిగూడ: పార్లమెంట్‌లో మహిళా బిల్లు పెట్టి అమోదించాలని బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ పటేల్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం బీసీ మహాసభ ఆధ్వర్యంలో మహిళా బిల్లుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కాచిగూడలో నిరసన ర్యాలీ నిర్వహించారు. దేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. మహిళా బిల్లును వ్యతిరేకించే పార్టీలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. తుంగబాబు, ధరణీదర్‌యాదవ్, జనార్దన్, నాగయ్యాయాదవ్, బాలయ్య, అలీం, పులిజాల కృష్ణ పాల్గొన్నారు.

భూకంపాలపై విద్యార్థులకు అవగాహన


శాస్త్రవేత్తలను సన్మానిస్తున్న దృశ్యం

కాచిగూడ: భారత్‌లో వస్తున్న భూకంపాలపై విద్యార్థులకు ప్రముఖ భూకంప శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. భవన్స్ న్యూ సైన్స్ కాలేజీలో నిర్వహించిన సెమినార్‌లో భూకంప శాస్త్రవేత్త డా. రాజేంద్రన్, సీనియర్ అసోసియేట్ డా.సీపీ రాజేంద్రన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను కళాశాల ప్రిన్సిపల్ పేరాల కృష్ణారావు ఘనంగా సత్కరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ జైకిషన్, అశోక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



కవాడిగూడ: మహిళలు ఆత్మ విశ్వాసంతో అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని ముషీరాబాద్ ఎస్సై సింగారపు స్వప్న అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం ముషీరాబాద్ కేర్ ఆసుపత్రిలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా వైద్యులు, వైద్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. మహిళల భద్రతకు ప్రభుత్వం, పోలీసు శాఖ ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు. ముషీరాబాద్ కేర్ ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సూర్యప్రకాష్, డాక్టర్ ఇమ్రాన్‌ఖాన్, స్వాతి, అర్చన, శిరీషారెడ్డి, డాక్టర్ అబుద్‌నఫీ తదితరులున్నారు.

ప్రతి అడుగూ ఉజ్వల భవితవైపు సాగాలి

ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్ అనిబిసెంట్ మహిళా డిగ్రీ కాలేజ్‌లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ సాయిశ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... విద్యార్థుల్లో కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి ఉండాలన్నారు. డిజిటల్ మీడియాను సద్వినియోగ పరచుకోవాలని, అనవసర విషయాలతో సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. అన్ని విషయాలూ నిజమని నమ్మరాదని... పరిశీలన చేసి, వేసే ప్రతి అడుగూ ఉజ్వల భవిష్యత్ వైపునకు పడేలా ప్రణాళికాబద్ధంగా సాగాలన్నారు. అన్ని విషయాలు తల్లిదండ్రులతో పంచుకోవడం వలన ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాలేజీ సెక్రటరీ డాక్టర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దయాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వీణారెడ్డి అతిథులను సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

దిల్‌సుఖ్‌నగర్: విద్యార్థులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించడం ద్వారా వారిలో మానసిక, శారీరక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని సీఎస్ఐఆర్ చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్ అన్నారు. ఆర్‌కేపురం భాష్యం లిటిల్ చాంప్స్ 12వ వార్షికోత్సవాలను బుధవారం ఆర్‌కేపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యాతో పాటు క్రమశిక్షణ, వినయ విధేయతలు, దేశభక్తి నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల సీఈఓ చైతన్య మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని.. వారిని ఉత్తములుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచుతూ వారికి ఉజ్వల భవిష్యత్తును అందించలన్నారు. పాఠశాల జడ్ఈఓ అంకమ్మరావు మాట్లాడుతూ... భాష్యం విద్యార్థులను అన్ని రంగాలలో సమర్థులుగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఆర్‌కేపురం భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్స్ అప్పారావు, రచన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకుట్టుకున్నాయి.

నెక్లెస్ రోడ్డులో 2 కె రన్

ఖైరతాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హార్వే నాష్ ఇండియా ఐటీ సంస్థ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులో 2కె రన్ నిర్వహించారు. 2కె రన్‌ను ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పీవీఎం శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. మన దేశంలో ఐటీ రంగంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రన్‌లో సంస్థ ఉద్యోగులతో పాటు మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రతిభకు పదును

చైతన్యపురి: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ముగిసింది. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు, వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్‌ను ఏర్పాటు చేసినట్లు పాఠశాల చైర్మన్ లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి తెలిపారు. విజ్ఞానం అంటే అత్యున్నతమైన సృజనాత్మకత కళారూపం వంటిదన్నారు. లైవ్ ఆర్గాన్స్ వాటి పనితీరు, గ్రహాల నమూనాలు, సేవ్ ఎన్విరాన్‌మెంట్ వంటి ఎగ్జిబిట్స్ ప్రదర్శించారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాధవి పాల్గొన్నారు.

ఓయూకు సింగరేణి కాలరీస్ రూ.1.2 కోట్ల విరాళం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ ఇంజినీరింగ్ కాలేజీలో తరగతి గదుల నిర్మాణానికి సింగరేణి కాలరీస్ లిమిటెడ్ నిర్వాహకులు కార్పొరేట్ సోషల్‌రెస్పాన్స్‌లో (సీఎస్ఆర్) రూ.1.2 కోట్ల విరాళాన్ని అందచేసింది. ఈ నిధులతో బుధవారం వర్సిటీలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో చేపట్టనున్న తరగతి గదుల భవన నిర్మాణానికి సింగరేణి కాలరీస్ సీఎండీ శ్రీధర్, వీసీ ప్రొ.రవిందర్, ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరామ్ వెంకటేష్, వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తదితరులు శంకుస్థాపన చేసి మాట్లాడారు.

‘ట్రాన్స్‌జెండర్లు గౌరవంగా జీవించాలి’

చైతన్యపురి: ట్రాన్స్ జెండర్స్ సంఘంలో గౌరవప్రదంగా జీవించాలని సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ జానకి రెడ్డి అన్నారు. కొంత మంది ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు ఫిర్యాదులు రావటంతో బుధవారం సాయంత్రం చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌తో కలసి సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ట్రాన్స్ జెండర్స్ నాయకులు ఆర్తి, సన తదితరులతో సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ... ట్రాన్స్‌జెండర్లను ఇతరులు.. లేదా ఇతరులు వీరిని ఇబ్బందులకు గురిచేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొంత మంది ట్రాన్స్ జెండర్స్ ముఖ్య కూడళ్లు, ఫంక్షన్ హాళ్లు, ఆధాత్మిక కేంద్రాలు, వారాంతపు సంతల వద్ద ప్రజలను ఇబ్బందులు పెడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి చర్యలకు పాల్పడవద్దని ట్రాన్స్ జెండర్స్‌కి అవగాహన కల్పించాలని కోరారు. కొంత మంది చేసే చర్యల వల్ల మిగిలిన అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ట్రాన్స్ జెండర్స్ గౌరవంగా జీవించేందుకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఝాన్సీలక్ష్మీబాయి నారీ శక్తి పురస్కారాలు



చిక్కడపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ కళాదర్బార్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో ఝాన్సీ లక్ష్మీబాయి నారీశక్తి పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. బుధవారం వాసవి గ్రూప్ నిర్వాహకులు రావుల వెంకటేశ్వరరావు ఐపీఎస్ గిరిధర్, వైద్యులు నరేంద్రకుమార్, గాయనీమణులు సురేఖ, విజయలక్ష్మి, కవితాచక్ర, తానా ప్రతినిధి దేవినేని లక్ష్మి, నిర్వాహకులు పొత్తూరి రంగారావు పాల్గొని పురస్కారాలు ప్రదానం చేశారు. సినీనటి సన, వేణువానిపుణులు జయప్రదరామ్మూర్తి, ప్రముఖ నృత్యకళాకారిణి పద్మశ్రీపద్మజారెడ్డి, వ్యాఖ్యాత్రి ఆశాలత, బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు బండి అపర్ణ, న్యాయవాది శ్రీదేవి, బాక్సింగ్ చాంపియన్ దివ్యలు పురస్కారాలను అందుకున్నారు.

దళిత హక్కుల పోరాట సమితి మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కాచిగూడ: దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ వాల్ పోస్టర్‌ను హిమాయత్‌నగర్‌లోని ముఖ్దుమ్‌భవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రతి రోజూ దళితులపై దాడులు, మారణహోమాలు జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. కులం ఆధారంగా ద్వేష పూరిత నేరాల ఘటనలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం, నర్సయ్య, బాలనర్సింహ, బాలమల్లేష్, అనిల్‌కుమార్, లక్ష్మణ్, ఆరుట్ల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ కమిషన్ చైర్మన్‌కు సత్కారం

అబిడ్స్: అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హైదరాబాద్ జిల్లా టీఎన్జీఓస్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని పేర్కొన్నారు. రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన తారీక్ అన్సారీని టీఎన్జీఓస్ కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా ముజీబ్ హుస్సేని మాట్లాడుతూ.. ఉద్యమ నాయకులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఉద్యమ నేత తారీక్ అన్సారీని మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బి.శంకర్, మహ్మద్ అబ్దుల్ మాజీద్ తదితరులు పాల్గొన్నారు.


తారీక్ అన్సారీని సత్కరిస్తున్న ముజీబ్ హుస్సేని

రేషన్ బియ్యం నిల్వ చేసి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

అంబర్‌పేట: గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేస్తూ.. విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన బుధవారం అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటేల్‌నగర్‌కు చెందిన సయ్యద్ తమీమ్ (21), ఎండీ మజర్ (28) స్థానికుల నుంచి కిలో రూ.7 చొప్పున బియ్యాన్ని కొనుగోలు చేసి రూ.11కు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో 22.40 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు విచారణ నిమిత్తం అంబర్‌పేట పోలీసులకు అప్పగించగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం


నర్సింగరావు (ఫైల్)

నల్లకుంట: మానసిక వేదనకు గురైన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ రవి తెలిపిన వివరాల ప్రకారం .. ప్రైవేటు వ్యాపారం చేస్తున్న నర్సింగరావు(58) కుటుంబసభ్యులతో కలిసి పద్మాకాలనీలో నివాసం ఉంటున్నారు. నాలుగేళ్ల క్రితం నల్లకుంటలోని ప్రసాద్ బాబుకు రూ. 10.5 లక్షలు అప్పుగా ఇచ్చాడు. ఏళ్లు గడుస్తున్నా ప్రసాద్‌బాబు అప్పు తిరిగి చెల్లించకపోవడంతో మానసిక వేదనకు గురైన నర్సింగరావు ఈనెల 6న ఇంట్లో ఎవరితో చెప్పకుండా అదృశ్యమయ్యాడు. బంధువులు వద్ద వాకబు చేసినా ఆచూకీ లభించలేదు. దీంతో భార్య బుధవారం నల్లకుంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అడ్డగుట్ట: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన మేరకు.. అడ్డగుట్టకు చెందిన మల్లేష్(51) మద్యానికి బానిసై ఈ నెల 4న మధ్యాహ్నం తాగి ఇంటికొచ్చి భార్యతో గొడవపడి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. గదిలో నుంచి అరుపులు కేకలు రావడంతో స్థానికులు వచ్చి అతడిని ఆస్పత్రికి తరలించారు. కాగా, చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు.

మహిళలకు సమాన హక్కులు కల్పించాలి

డీఎస్సీ, బీఈడీ మెరిట్ అభ్యర్థుల దీక్షకు ఎమ్మెల్యే సీతక్క మద్దతు


నిరసన దీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క తదితరులు

కవాడిగూడ: మహిళలకు సమానత్వం, విద్యా, ఉద్యోగ హక్కులలో సమాన అవకాశాలు కల్పించినప్పుడే మహిళా సాధికారిత సాధ్యం అవుతుందని దీనికోసం మహిళలు ఐకమత్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. డీఎస్సీ 2008 బీఈడీ మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేయకుండా ప్రభుత్వం మోసం చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తెలంగాణ ఆత్మగౌరవ వేదిక, డీఎస్సీ 2008 బీఈడీ మెరిట్ క్యాండేట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో తెలంగాణ ఆత్మగౌరవ వేదిక అధ్యక్షురాలు ఇందిరాశోభన్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జోష్నతో పాటు బీఈడీ మెరిట్ మహిళా అభ్యర్థులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హంగు, ఆర్భాటాలతో నిర్వహించడమే తప్పా.. పట్టించుకోవడం లేదన్నారు. అసోసియేషన్ మహిళానేతలు ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంఘమేశ్వర్, శ్రీనివాస్‌నాయక్, సతీష్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, జయప్రకాష్ తదితరులున్నారు.

సాహితీ జిగీష పురస్కారాల ప్రదానం



చిక్కడపల్లి: రెండు, మూడు దశాబ్దాల క్రితం ఇంటికే పరిమితమైన మహిళలు నేడు భిన్న రంగాలలో రాణిస్తున్నారని మహిళా ప్రముఖులు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం త్యాగరాయగానసభలోని కళాదీక్షితులు కళావేదికపై సాహితీ జిగీష మహిళా సాహితీ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకురాలు కమలాకర భారతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్త్రీ శక్తిని తక్కువ అంచనా వేసేవారు నేటికి సమాజంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయం శక్తితో ఎందరో స్త్రీలు ఉన్నత స్థానానికి ఎదిగారని మనదేశం మహిళల పురోగతికి అవకాశాలు కల్పిస్తోందన్నారు. పులిగడ్డ విజయలక్ష్మి ఈ సభకు అధ్యక్షత వహించారు.

◆ సాహితి రంగంలో భారతి, సంగీత రంగంలో దివ్య, నాట్యరంగంలో స్రవంతి వైద్య రంగంలో పద్మావతి, సాహితి రంగంలో నాగరత్న, పత్రికా రంగంలో పురస్కారాలను అందుకున్నారు. లలితా పరమేశ్వరి, ఉమాశశి, జ్యోతి రుద్రమదేవి, లలిత వాణి, లీలావాణిలు చేపట్టిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించాలి

చంపాపేట: విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జైళ్ల శాఖ విశ్రాంత ఐజీ సైదయ్య అన్నారు. బుధవారం చంపాపేట భాష్యం పాఠశాలలో సంతోష్‌నగర్, మీర్‌పేట భాష్యం లిటిల్ చాంప్స్ ప్రాథమిక పాఠశాలల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భాష్యం విద్యా సంస్థల సీఈఓ చైతన్య, జెడ్ఈఓ అంకమ్మరావులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సైదయ్య మాట్లాడుతూ... చిన్నారలను సెల్ ఫోన్ కల్చర్‌కు దూరంగా ఉంచాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉందన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన ఫోక్, వెస్టన్, శాస్త్రీయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

